వైభవంగా నరసన్న తెప్పోత్సవం



పూజల్లో పాల్గొన్న జక్కంపూడి గణేష్ తదితరులు



స్వామివారి పల్లకీ మోస్తున్న విజయలక్ష్మి

- కోనేరులో విహరించిన స్వామివారు
- తరలివచ్చిన భక్తులు

మధురపూడి: కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి తెప్పోత్సవం శుక్రవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకుని స్వామివారి కోనేరులో ఈ ఉత్సవం నిర్వహించారు. విద్యుత్ కాంతులు, బాణసంచా కాల్పుల మధ్య అత్యంత వైభవంగా జరిపారు. స్వామివారి దత్తత దేవస్థానమైన అన్నవరం దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హంస వాహనంపై స్వామివారు మూడుసార్లు విహరించారు. అనంతరం అక్కడి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెప్పోత్సవం ముగిసిన తర్వాత తిరిగి ఆలయానికి చేరుకునే సందర్భంలో స్థానికులు ఇళ్ల ముందు ముగ్గులు వేసి, హారతులతో స్వామికి స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత స్వామిని అలయంలో దర్శించుకుని, పల్లకీని కొద్దిసేపు మోశారు. అలాగే స్వామి వారి పాదల చెంత వల్లేపల్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో పాటు దీపోత్సవం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధితో పాటు, రంగనాథస్వామి ఆలయ శంకుస్థాపన త్వరలో జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, నరసింహస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు తాడి రజనీ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు తాడి హరిశ్చంద్ర ప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, వాకా నరసింహరావు, బొండాడ చందు, అయిల రామకృష్ణ, అన్నవరం దేవస్థానం అధికారులు డి.గుర్రాజు, రాజబాబు, కిషోర్ బాబు పాల్గొన్నారు.



హంసవాహనంపై కోనేరులో విహరిస్తున్న స్వామివారు

క్లుప్తంగా

వైద్య పరీక్షలు

రంగంపేట: రాజమహేంద్రవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రంగంపేటలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 250 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కంటి పరీక్షలు నిర్వహించి 15 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందించారు. ఇద్దరికి కంటి ఆపరేషన్లు అవసరం కాగా ఉచితంగా ఆపరేషన్ చేయనున్నారు. మరో 400 మందికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. స్థానిక ఎస్‌బీ హోమియో కేర్ ఆధ్వర్యంలో 350 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్ సలాది శ్రీనివాసరావు, జేసీ మాధవరావు, లయన్ రాఘవులు, గ్రంధి లక్ష్మీవసంతకుమారి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

అనపర్తి: స్థానిక జీబీఆర్ విద్యా సంస్థ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో జీబీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 67 మంది విద్యార్థుల నుంచి కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ రక్తాన్ని సేకరించింది. కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్‌కు చెందిన డాక్టర్ కామరాజు, బ్యాంక్ అనపర్తి బ్రాంచ్ మేనేజర్ వి.స్వామి పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు

సీతానగరం: మండల యునైటెడ్ పాస్టర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింగవరం చర్చిలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రాజు జోషియ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ, అంకితభావం కలిగి ఉండాలన్నారు. సర్పంచ్ సంగన పోశియ్య, కేఎస్ రావు, డానియెట్ విల్సన్, నక్కా విజయ్ కుమార్, పి.పద్మారావు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సంతాపం

రాజానగరం: పూర్వపు రాజానగరం పంచాయతీ సమితి పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి, ఎందరో అభిమానాన్ని చూరగొన్న కోరుకొండ బ్రహ్మాజీరావు మృతిపై మండల యూటీఎఫ్ శాఖ సంతాపం తెలిపింది. మండల శాఖ అధ్యక్షుడు ఎం.శ్రీనుబాబు, జిల్లా కార్యదర్శి సీహెచ్ దయానిధి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.అరుణకుమారి తదితరులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలంటూ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

10 నుంచి కులగణన

సీతానగరం: కులగణన సర్వే వచ్చే డిసెంబర్ 10 నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. ఈనెల 27 నుంచి జరగాల్సిన సర్వే వాయిదా పడిందన్నారు. వచ్చే నెల 10 నుంచి వారం రోజులు జరుగుతుందన్నారు. వలంటీర్లతో కలిసి సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 20 పైగా ఉన్న అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. సర్వే కోసం వలంటీర్ల సెల్‌ఫోన్లకు ప్రత్యేక యాప్ రూపొందించారన్నారు.

అటు చదువు.. ఇటు క్రీడలు

- అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- పాఠశాలల్లో వినూత్న విద్యాబోధన
- విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ

మధురపూడి: చదువే పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వాసం. ఆ మేరకు ఆయన రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశారు. నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా అన్ని వసతులు కల్పించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేశారు. అలాగే చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. దానిలో భాగంగానే క్రీడా పరికరాలను ప్రతి పాఠశాలకూ అందజేశారు.

రాజానగరం నియోజకవర్గంలో..

రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల్లో 173 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇక్కడ 19,292 మంది విద్యార్థులు చదువుతున్నారు. మండలానికి 40 పరికరాలు చొప్పున 3 మండలాల్లో 120 ఆట వస్తువులను అందించడం జరిగింది. క్రీడా వస్తువుల పంపిణీతో దోసకాయలపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు స్కిప్పింగ్ ఆటల పోటీల్లో తమదైన శైలిని ప్రదర్శించారు. ఆ మేరకు పోటీల్లో బహుమతులందుకున్నారు.



పాఠశాలలకు పంపిణీ చేస్తున్న ఆటవస్తువులు

క్రీడా పరికరాలు ఇవే..

వాలీబాల్ నెట్, బాల్ తదితర పరికరాలు, త్రోబాల్, నెట్, స్కిప్పింగ్ తాడు, సామగ్రిని అన్ని పాఠశాలలకు అందజేశారు. ఫుట్‌బాల్ మెటీరియల్, 3, 4 కేజీల షాట్‌పుట్‌లు, వేయింగ్ మిషన్ ఇచ్చారు. యోగా చేసుకోవడానికి అవసరమైన మేట్‌లను కూడా పంపిణీ చేశారు.

వంటపాత్రలు

మధ్యాహ్న భోజనం పథకంలో వంట చేయడానికి అవసరమైన పాత్రలను కూడా ప్రభుత్వం అందించింది. నియోజకవర్గంలో ఇస్కాన్ టెంపుల్ అక్షయ పాత్ర కార్యక్రమం నిర్వహణలో ఉన్న పాఠశాలలను మినహాయించి, మిగిలిన వాటికి పంపిణీ చేశారు.

మండలం	స్కూళ్లు	ఆట వస్తువులు	విద్యార్థులు
కోరుకొండ	55	40	7,192
రాజానగరం	61	40	7,382
సీతానగరం	57	40	4,718
మొత్తం	173	120	19,292

క్రీడలకూ ప్రాధాన్యం



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆట వస్తువులను అందజేసింది. కోరుకొండ మండలంలోని 55 పాఠశాలల్లో 7,192 మంది విద్యార్థులున్నారు. వీరికి 40 రకాల ఆటవస్తువులను అందజేశాం.

– కుశలవ దొర, ఎంఈఓ

విద్యార్థుల అభ్యున్నతి



విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు. దానిలో భాగంగానే పాఠశాలలను అభివృద్ధి చేశారు. వసతులు కల్పించారు. విద్యా బోధనలో అనేక మార్పులు తీసుకువచ్చారు.

– కంటే వినయ్ తేజ, వైఎస్సార్ సీపీ నాయకుడు

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం

- అర్హులందరూ నమోదు చేసుకోవాలి
- కలెక్టర్ మాధవీలత



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కలెక్టర్ మాధవీలత తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ మాధవీలత పిలుపునిచ్చారు. స్పెషల్ సమ్మరీ స్వీప్ – ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక వై.జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎలక్టోరల్ నమోదు అధికారి కె.దినేష్ కుమార్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఓటరు నమోదుపై అవగాహన కల్పించే ఎల్‌ఈడీ స్క్రీన్‌తో గల వాహనాన్ని, ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విస్తృత స్థాయిలో స్పెషల్ సమ్మరీ కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును ఉందో, లేదో సరిచూసుకోవాలన్నారు. 2024 జనవరి ఒకటికి 18 ఏళ్లు నిండేవారందరూ అర్హులేనన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఎనిమిది కూడళ్లలో కియోస్కోలను ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా ఓటు నమోదు, మార్పులు చేర్పులు తదితర వాటి కోసం ప్రజలు కియోస్కోలను సందర్శించాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ స్వీప్ కార్యాచరణలో భాగంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీపీవో జేవీ సత్యనారాయణ, అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

మధురపూడి: కోరుకొండ మండలం బూరుగపూడి రామాలయం సెంటర్‌లో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వాములు పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి కుమార స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో బుజ్జి దంపతులు, అడపా రామకృష్ణ, కట్టా వీరసూరి తదితరులు పాల్గొన్నారు.



పడిపూజ చేస్తున్న స్వాములు

ఎస్‌కేఆర్ మహిళా కళాశాలపై న్యాయపోరాటం

కంబాలచెరువు: తన ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ మూడు నెలలుగా ఎస్‌కేఆర్ ఎంబీఏ మహిళా కళాశాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదని, ఇంకా వెతుకుతున్నామని కళాశాల ఇన్‌చార్జి వి.విద్యాప్రతిమ చెబుతున్నారని ఎంబీఏ విద్యార్థిని సీహెచ్.రమా సుహార్షిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలకు బాధిత విద్యార్థి తన తల్లిదండ్రులతో కలసి వెళ్లి సర్టిఫికెట్లను అడిగారు.

క్లుప్తంగా

నేడు సత్తి వీర్రెడ్డి విగ్రహం ఆవిష్కరణ

అనపర్తి: మండలంలోని రామవరానికి చెందిన మాజీ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు, దివంగత నేత సత్తి వీర్రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ శనివారం జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి శుక్రవారం విలేకరులకు వివరించారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.

కార్తిక వన సమారాధన

పెదపూడి: పుట్టకొండ గ్రామంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం గ్రామస్తుల సహకారంతో కార్తికవన సమారాధన నిర్వహించారు.ఎంపీడీఓ వీవీ సాయిబాబు, ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ వల్లు వెంకటరమణ, సచివాలయ కార్యదర్శులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని, ఉసిరి చెట్టు వద్ద గణపతి పూజ, కార్తిక దామోదర పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వల్లు సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు రాట మంచి

బిక్కవోలు: రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన స్థానిక శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలకు శనివారం రాట మంచి చేస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ ఏఎంసీ చైర్మన్ జంగా వీర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. దీంతో డిసెంబర్ 17వ తేదీన షష్ఠి సందర్భంగా ఆలయంలో నిర్వహించే ఉత్సవాలకు పనులు ప్రారంభమవుతాయి.

కళ్లజోళ్ల పంపిణీ



విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేసిన నాయకులు

బిక్కవోలు: మండలంలోని ఊలపల్లి గ్రామంలోని విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల గ్రామంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. వారిలో దృష్టి లోపం ఉన్న 15 మంది విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన కళ్ళజోళ్లు అందించారన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల ప్రసాద్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.లోవకుమారి పాల్గొన్నారు.

పశువుల సంరక్షణ కార్డులు సిద్ధం

మధురపూడి: పశువులు, మేకలు, గొర్రెల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం కార్డులను జారీ చేసిందని పశుసంవర్ధకశాఖ ఏడీ పి.ప్రభావతి తెలిపారు. ఆమె శుక్రవారం బూరుగుపూడిలో విలేకరులతో మాట్లాడారు. పశువుల ఆరోగ్య భద్రత కోసం పశుసంవర్ధక శాఖ పలు కొత్త పథకాలను నిర్వహిస్తోందన్నారు. దానిలో భాగంగా పశువులకు ఎటువంటి రోగాలు వచ్చినా, వాటికి వైద్య సేవలందించడం జరుగుతోందన్నారు. వివిధ రకాల వైరస్‌లు రాకుండా ముందస్తుగా వ్యాక్సిన్లు, రోగం సోకితే వైద్యం అందజేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఆరోగ్య సంరక్షణ కార్డులను వాటి యజమానులందరికీ ఇస్తున్నట్టు తెలిపారు. సంబంధిత రైతులందరూ కార్యాలయానికి వెళ్లి వాటిని తీసుకోవాలన్నారు. కోరుకొండ మండలంలో 7,770 ఆవులు, 15,395 గేదెలు, 8,938 గొర్రెలు, 4,058 మేకలు ఉన్నట్టు తెలిపారు.

క్షీరాబ్ది ద్వాదశి పూజలు



తులసి, ఉసిరి కొమ్మలకు చేసిన అలంకరణ

బిక్కవోలు: మండలంలో క్షీరాబ్ది ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్తిక మాసం ద్వాదశి రావడంతో భక్తులు ఆలయాలు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇంటి వద్ద తులసి కోటకు పందిరి ఏర్పాటు చేసి, ఉసిరి కొమ్మను తీసుకు వచ్చి రెండింటికీ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యాలు సమర్పించారు.

ఘనంగా భారతీయ భాషోత్సవాలు

బిక్కవోలు: మండలంలోని పందలపాక ఉన్నత పాఠశాలలో భారతీయ భాషోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పంజాబీ భాషలో ప్రతిజ్ఞ, ఇతర భాషలలో ప్రార్థన గీతాలు పాడించారు. ఈ ఉత్సవాలలో విద్యార్థులతో తెలుగులో మొట్టమొదటి తెలుగు కవయిత్రి మొల్ల ,తెలుగు భాషకు వన్నె తెచ్చిన గిడుగు రామూర్తి పంతులు వేషధారణ చేయించారు. అనంతరం హెచ్ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు.

చేలకు మందభాగ్యం!

- గొర్రెల మందతో భూసారం పెంపు
- అధిక దిగుబడులకు ఆస్కారం
- తగ్గనున్న ఎరువులు, పురుగు మందుల వినియోగం



పంట పొలాల్లో గొర్రెల మంద

బిక్కవోలు: నేల సారవంతంగా ఉంటే ఏ పంటయినా దిగుబడి హెచ్చుగా ఉంటుంది. అందుకే రైతులు ఎప్పటికప్పుడు భూమిని సారవంతం చేస్తూనే ఉంటారు. ఖరీఫ్ పంట పూర్తయిన ప్రస్తుత తరుణంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎక్కువ శాతం పొలాలను రబీ సాగుకు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భూసారం పెంచేందుకు రైతులు గొర్రెల మందలను పొలాల్లో ఏర్పాటు చేస్తున్నారు. గొర్రెల పెంట ద్వారా భూమి సారం పెరుగుతుందని రైతులు చెబుతున్నారు. వరిచేలల్లో మేపుతూ రెండు,మూడు రోజుల పాటు గొర్రెల మందను అక్కడే ఉంచుతారు.

ఖాళీ పొలాల్లో..

ప్రస్తుతం ఖాళీ అయిన పొలాల్లో గొర్రెలను మేపుతున్నారు. ఒక్కో మందలోనూ 150 నుంచి 200 గొర్రెలు ఉంటున్నాయి. గొర్రెలు వరిచేలల్లో మేత మేసేటప్పుడు పెంట చేలల్లో పడుతుంది. రాత్రి వేళల్లో ఎకరం నేలలో ఒక్కో గొర్రెల మందను కట్టి వేస్తుంటారు. తెల్లవారే సరికి చేనంతా గొర్రెల పెంటతో నిండి ఉంటుంది. గొర్రెల మందను కట్టిన చేలకు నీళ్లు పెట్టి దమ్ము చేయడం ద్వారా చేలల్లోని మట్టిలో గొర్రెల పెంట కలిసి నేల సారవంతంగా మారుతుంది. గతంలో రైతుల ఇళ్ల వద్ద పశువులు ఉండేవి. వాటి నుంచి వచ్చిన పెంటను వరి చేలల్లో చల్లి పంటకు ఎరువుగా ఉపయోగించేవారు. ప్రస్తుతం పశువుల పోషణ కష్టతరంగా మారింది. దీంతో రైతులు పశుపోషణపై ఆసక్తి చూపడం లేదు. ఇలాంటి తరుణంలో ఒక్కో ఎకరానికి ఎంతో కొంత నగదు ఇచ్చి మందలను చేలల్లో కట్టుకుంటున్నారు.

అనపర్తి నియోజకవర్గంలో ఇలా..

అనపర్తి మండలంలో 3,144 గొర్రెలు, 481 మేకలు ఉన్నాయి. బిక్కవోలు మండలంలో 3,660 గొర్రెలు, 695 మేకలు, పెదపూడి మండలంలో 44 గొర్రెలు, 294 మేకలు, రంగంపేట మండలంలో 3,679 గొర్రెలు, 3,139 మేకలు ఉన్నాయి.

నేల సారవంతమవుతుంది



వరి చేలల్లో గొర్రెల మందలను కట్టించుకోవడం వలన పెంట భూమిలో కలిసి నేల సారవంతమవుతుంది. దమ్ము చేసిన సమయంలో మట్టితో కలిసి నేల గుల్లబారుతుంది. ఎరువులు, మందుల ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి.

– సామ్యూల్‌జాన్, ఏవో, బిక్కవోలు

దాతల సహకారం అభినందనీయం



ఆడిటోరియంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి దంపతులు

అనపర్తి: గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని పొలమూరులో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించిన ద్వారంపూడి నారాయణరెడ్డి, మాణిక్యం ఆడిటోరియంను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్వారంపూడి నారాయణరెడ్డి వ్యాపార రీత్యా గ్రామాంతరంలో స్థిరపడినా సొంత గ్రామంపై ఉన్న మమకారంతో గ్రామంలో ఆలయాల అభివృద్ధి, సామాజిక సేవ కార్యక్రమాలకు తనవంతు చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పొలమూరు గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే దంపతులను గ్రామ ప్రముఖులు, వైఎస్సార్ సీపీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం కార్తికవన సమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి, ప్రియాంక, జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావరలక్ష్మి, పొలమూరు, అనపర్తి సర్పంచ్‌లు గుడాల ధనలక్ష్మి, వారా కుమారి, ఉపసర్పంచ్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి సూరారెడ్డి పాల్గొన్నారు.

సమ్మె నోటీసు ఇచ్చిన ఉద్యోగులు



ఎంఈఓ గౌరమ్మకు సమ్మె నోటీసు ఇస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

గోకవరం: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం ఎంఈఓ బి.గౌరమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న సమ్మెకు దిగుతున్నామని, దీనిలో భాగంగా ముందస్తుగా సమ్మె నోటీసు ఇచ్చినట్టు మండల జేఏసీ నాయకులు తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

మహిళల ఆరోగ్యంతోనే సమాజ అభ్యున్నతి

- నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు
- వర్సిటీలో అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందని, మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టిని సారించాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ డవలప్‌మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో 'ఉమెన్ హెల్త్ అండ్ హైజీన్' అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలలోను పురుషులతో పోటీ పడుతూ, ఉన్నత స్థానాలలో నిలుస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ఎంసీ హేమనళిని మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుతో నేటి కాలంలో ఎక్కువ మంది మహిళలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. మహిళలు శారీరక, మానసిక ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. ఉమామహేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ సహకారంతో యూనివర్సిటీలో టైలరింగ్‌లో రెండు నెలల సర్టిఫికెట్ కోర్సును ప్రవేశపెడుతున్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నన్నయ వర్సిటీ సందర్శన

ఆదికవి నన్నయ యూనివర్సిటీని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు శుక్రవారం సందర్శించారు. తన గురువైన ఆయనకు నన్నయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు స్వాగతం పలికి, సత్కరించారు.

బీసీల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

- కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరిస్తా
- దివాన్ చెరువు బీసీ నాయకులకు ఎంపీ భరత్ రామ్ హామీ



ఎంపీ భరత్ రామ్‌ను కలిసిన దివాన్ చెరువు బీసీ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: బీసీల సంక్షేమం, అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివిధాలుగా సహకరిస్తున్నారని, ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బీసీ సామాజిక వర్గీయులకు వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్‌రామ్ విజ్ఞప్తి చేశారు. వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను శుక్రవారం ఉదయం దివాన్ చెరువు గ్రామానికి బీసీ సామాజిక నాయకులు, యువత కలిశారు. ఎంపీకి దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ గౌడ, శెట్టిబలిజ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రభుత్వ పరంగా సహకరించాలని కోరారు. ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని ఎంపీ భరత్‌రామ్‌కు అందజేశారు. స్పందించిన ఎంపీ మాట్లాడుతూ దివాన్ చెరువులో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తప్పక సహకరిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అవసరమైన స్థలం ఉందా అని అడగడంతో పాటు తహసీల్దార్, వీఆర్వోలను అడిగి ప్రభుత్వ స్థలం ఎక్కడైనా ఉంటే దాని వివరాలతో దరఖాస్తు చేసుకుంటే వెంటనే జాయింట్ కలెక్టర్‌కు చెప్పి మంజూరు చేయిస్తానన్నారు. అలాగే సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరుతో పాటు ఆర్థికంగా కూడా సహకరిస్తానన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన వంతుగా రూ.20 లక్షల నిధులు మంజూరు చేయిస్తానన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారో అందరూ ఏకాభిప్రాయంతో తెలిపితే పది రోజుల్లో విగ్రహాన్ని అందజేస్తానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో దివాన్ చెరువు గ్రామ బీసీ నాయకులు మార్గాని శ్రీను(ఎంఎస్సార్), మార్గాని రాజుగారి శ్రీను, బడుగు గోపి, మార్గాని చంటి, పీఎస్ఆర్ పండు, తరుణ్ కుమార్, మార్గాని శ్రీను ఉన్నారు.

మైనార్టీల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం



రహదారి ప్రారంభం సందర్భంగా ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి తదితరులు

ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ముస్లిం మైనార్టీల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక పాతవూరు నల్ల కాలువ వంతెన నుండి ముస్లిం శ్మశాన వాటిక వరకు అభివృద్ధి పరచిన రహదారిని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ, ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు, మైనార్టీలకు సంక్షేమ పథకాల మంజూరు చేయడంతోపాటు మైనార్టీ వర్గానికి నామినేటెడ్ పదవులు ఇచ్చి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారన్నారు. ముస్లిం శ్మశాన వాటికకు వెళ్లే రహదారి అభివృద్ధికి నోచుకోక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ ఇబ్బందులను తెలుసుకుని ముస్లిం సోదరులు కోరిక మేరకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి తన సొంత సొమ్ముతో రాంబాబు యువసేన ఆధ్వర్యంలో రూ.2.15 లక్షలతో రాహదారిని అభివృద్ధి పరచడం అభినందనీయమన్నారు. పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆరిఫ్, బోర్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి, సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగంగ అధ్యక్షుడు ఎస్ఎస్, ఎంపీటీసీ సభ్యులు ఏడుకొండలు, కొండేటి భీమేష్, పంచాయితీ వార్డు సభ్యులు చింతా సుజాత, కోటి, కాశీ డేవిడ్ రాజు, కొత్తూరు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి గంగిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

రాజానగరం: జాతీయ ఫార్మసీ 62వ వారోత్సవాలలో భాగంగా గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్యశిబిరం నిర్వహించారు. లెనోరా దంత వైద్య కళాశాల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 160 మంది విద్యార్థులు, అధ్యాపకులకు డాక్టర్ బి.శాంతిప్రియ, బృందం దంత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి వైద్య సలహాలు ఇచ్చారు. దంత సంరక్షణపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ ధనరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామచంద్రన్, ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ మీరా పాల్గొన్నారు.

అన్న సమారాధన



గాడాలలో స్వాములతో భోజనం చేస్తున్న జక్కంపూడి గణేష్

మధురపూడి: కోరుకొండ మండలం గాడాల గ్రామంలో అయ్యప్పస్వామి మాలధారులకు శుక్రవారం వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నసమారాధన చేశారు. వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీతానగరం: చినకొండేపూడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అన్నసమారాధన చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు నాలుగు వేల మంది భక్తులు తరలివచ్చారు. కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా గురువారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, ఏకాహం నిర్వహించారు. అనంతరం ద్వాదశి శుక్రవారం అన్నసమారాధన జరిపారు.

కులగణన సర్వే వాయిదా

పెదపూడి: ఈ నెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్వహించ తలపెట్టిన కులగణన సర్వే డిసెంబర్ 10కి రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసినట్లు ఈఓపీఆర్డీ ఎంసత్యనారాయణరెడ్డి తెలిపారు. పెదపూడిలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న కులగణన సర్వే అనివార్య కారణాలతో వాయిదా వేశారన్నారు. ఈ సర్వే గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు చేయాల్సి ఉన్న నేపథ్యంలో వాయిదా వేశారన్నారు.

ప్రిన్సిపాల్ అబ్బాయిరెడ్డికి డాక్టరేట్



అనపర్తి: స్థానిక జీబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నల్లమిల్లి అబ్బాయిరెడ్డికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. దీనికి సంబంధించి యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.కిరణ్మయి నుంచి ఉత్తర్వులు అందినట్లు శుక్రవారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. ఇంపాక్ట్ ఆఫ్ సెగ్మెంటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఇన్వెస్టర్స్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ డెసిషన్ మేకింగ్ ఇన్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ క్యాపిటల్ రీజినల్ డెవలప్‌మెంట్ ఏరియా, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై విజయవాడ నిమ్రా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ టి.నారాయణమూర్తి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం



కోటపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



గండ్రేడులో ఆవిష్కరించిన సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డు

రంగంపేట: రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మండలంలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గవరసాని లక్ష్మీదుర్గ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు చంద్రన్న మాట్లాడుతూ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటినీ అవినీతికి తావులేకుండా పథకాలను అమలు చేశామన్నారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమాన్ని కోరే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొక్కసారి సీఎంగా చేసుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా జరిగిన లబ్ధిని ప్రజా ప్రతినిధులు వివరించారు. సంక్షేమ పథకాల బోర్డును ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌ను అందించారు. లబ్ధిపొందిన వారి నుంచి వేలిముద్రలు సేకరించారు. ఆయా కుటుంబాలకు ఇంతవరకు ఏయే పథకాలు అందాయి, అనే వివరాలు అడిగి దానిపై సంతృప్తి చెందారో లేదో తెలుసుకున్నారు. వారింకా ఏ పథకానికి అర్హులో గుర్తించి వాటి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత, రైతు విభాగాల కార్యదర్శులు పాలాటి నాగేశ్వరరావు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు సుంకర అప్పారావు, పార్టీ కన్వీనర్ గవరసాని రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే విద్యాభివృద్ధి

పెదపూడి: రాష్ట్రంలో విద్యాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని ఎంపీపీ కేతా తులసి అన్నారు. గండ్రేడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నోడల్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణరెడ్డి నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలు తెలిపే బోర్డు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించి ప్రజలకు గ్రామసభ నిర్వహించారు. వలంటీరు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నుంచి ఏ కుటుంబం ఎంత లబ్ధి పొందిందో వివరించి ఇంకా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉన్నారా లేదా అనే వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ సీఎం జగన్ ఇంగ్లిష్ మీడియం విద్య, అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, విద్యా వసతి, జగనన్న గోరుముద్ద వంటి పథకాలతో విద్యాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. సర్పంచ్ కుడిపూడి మాధవీలత, ఉప సర్పంచ్ కర్రి శ్రీను, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే అన్ని వర్గాలకూ న్యాయం



కుతుకులూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సత్తి రామకృష్ణారెడ్డి

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కుతుకులూరు గ్రామ సచివాలయం–2 పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు ఆర్కే, పులగం రామకృష్ణారెడ్డి, పీహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లమిల్లి సుబ్బారెడ్డి, పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చిర్ల వీర్రాఘవరెడ్డి, ఎంపీడీఓ కె.హిమ మహేశ్వరి, ఈఓపీఆర్డీ పద్మజ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపైనే జగనన్న దృష్టి

బిక్కవోలు: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని బిక్కవోలు సచివాలయం 4 వద్ద ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో రూ.22,19,2,629తో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా అప్పాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొసారి ఆశీర్వదించి, మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గువ్వల సత్తి రెడ్డి, పోతుల ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు సత్తి వీర్రెడ్డి విగ్రహం ఆవిష్కరణ

అనపర్తి: మండలంలోని రామవరానికి చెందిన మాజీ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు, దివంగత నేత సత్తి వీర్రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ శనివారం జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి శుక్రవారం విలేకరులకు వివరించారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.

కార్తిక వన సమారాధన

పెదపూడి: పుట్టకొండ గ్రామంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం గ్రామస్తుల సహకారంతో కార్తికవన సమారాధన నిర్వహించారు.ఎంపీడీఓ వీవీ సాయిబాబు, ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ వల్లు వెంకటరమణ, సచివాలయ కార్యదర్శులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని, ఉసిరి చెట్టు వద్ద గణపతి పూజ, కార్తిక దామోదర పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వల్లు సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు రాట మంచి

బిక్కవోలు: రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన స్థానిక శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలకు శనివారం రాట మంచి చేస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ ఏఎంసీ చైర్మన్ జంగా వీర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. దీంతో డిసెంబర్ 17వ తేదీన షష్ఠి సందర్భంగా ఆలయంలో నిర్వహించే ఉత్సవాలకు పనులు ప్రారంభమవుతాయి.

కళ్లజోళ్ల పంపిణీ



విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేసిన నాయకులు

బిక్కవోలు: మండలంలోని ఊలపల్లి గ్రామంలోని విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల గ్రామంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. వారిలో దృష్టి లోపం ఉన్న 15 మంది విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన కళ్ళజోళ్లు అందించారన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల ప్రసాద్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.లోవకుమారి పాల్గొన్నారు.

పశువుల సంరక్షణ కార్డులు సిద్ధం

మధురపూడి: పశువులు, మేకలు, గొర్రెల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం కార్డులను జారీ చేసిందని పశుసంవర్ధకశాఖ ఏడీ పి.ప్రభావతి తెలిపారు. ఆమె శుక్రవారం బూరుగుపూడిలో విలేకరులతో మాట్లాడారు. పశువుల ఆరోగ్య భద్రత కోసం పశుసంవర్ధక శాఖ పలు కొత్త పథకాలను నిర్వహిస్తోందన్నారు. దానిలో భాగంగా పశువులకు ఎటువంటి రోగాలు వచ్చినా, వాటికి వైద్య సేవలందించడం జరుగుతోందన్నారు. వివిధ రకాల వైరస్‌లు రాకుండా ముందస్తుగా వ్యాక్సిన్లు, రోగం సోకితే వైద్యం అందజేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఆరోగ్య సంరక్షణ కార్డులను వాటి యజమానులందరికీ ఇస్తున్నట్టు తెలిపారు. సంబంధిత రైతులందరూ కార్యాలయానికి వెళ్లి వాటిని తీసుకోవాలన్నారు. కోరుకొండ మండలంలో 7,770 ఆవులు, 15,395 గేదెలు, 8,938 గొర్రెలు, 4,058 మేకలు ఉన్నట్టు తెలిపారు.

క్షీరాబ్ది ద్వాదశి పూజలు



తులసి, ఉసిరి కొమ్మలకు చేసిన అలంకరణ

బిక్కవోలు: మండలంలో క్షీరాబ్ది ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్తిక మాసం ద్వాదశి రావడంతో భక్తులు ఆలయాలు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇంటి వద్ద తులసి కోటకు పందిరి ఏర్పాటు చేసి, ఉసిరి కొమ్మను తీసుకు వచ్చి రెండింటికీ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యాలు సమర్పించారు.

ఘనంగా భారతీయ భాషోత్సవాలు

బిక్కవోలు: మండలంలోని పందలపాక ఉన్నత పాఠశాలలో భారతీయ భాషోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పంజాబీ భాషలో ప్రతిజ్ఞ, ఇతర భాషలలో ప్రార్థన గీతాలు పాడించారు. ఈ ఉత్సవాలలో విద్యార్థులతో తెలుగులో మొట్టమొదటి తెలుగు కవయిత్రి మొల్ల ,తెలుగు భాషకు వన్నె తెచ్చిన గిడుగు రామూర్తి పంతులు వేషధారణ చేయించారు. అనంతరం హెచ్ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు.

చేలకు మందభాగ్యం!

- గొర్రెల మందతో భూసారం పెంపు
- అధిక దిగుబడులకు ఆస్కారం
- తగ్గనున్న ఎరువులు, పురుగు మందుల వినియోగం



పంట పొలాల్లో గొర్రెల మంద

బిక్కవోలు: నేల సారవంతంగా ఉంటే ఏ పంట యినా దిగుబడి హెచ్చుగా ఉంటుంది. అందుకే రైతులు ఎప్పటికప్పుడు భూమిని సారవంతం చేస్తూనే ఉంటారు. ఖరీఫ్ పంట పూర్తయిన ప్రస్తుత తరుణంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎక్కువ శాతం పొలాలను రబీ సాగుకు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భూసారం పెంచేందుకు రైతులు గొర్రెల మందలను పొలాల్లో ఏర్పాటు చేస్తున్నారు. గొర్రెల పెంట ద్వారా భూమి సారం పెరుగుతుందని రైతులు చెబుతున్నారు. వరిచేలల్లో మేపుతూ రెండు,మూడు రోజుల పాటు గొర్రెల మందను అక్కడే ఉంచుతారు.

ఖాళీ పొలాల్లో..

ప్రస్తుతం ఖాళీ అయిన పొలాల్లో గొర్రెలను మేపుతున్నారు. ఒక్కో మందలోనూ 150 నుంచి 200 గొర్రెలు ఉంటున్నాయి. గొర్రెలు వరిచేలల్లో మేత మేసేటప్పుడు పెంట చేలల్లో పడుతుంది. రాత్రి వేళల్లో ఎకరం నేలలో ఒక్కో గొర్రెల మందను కట్టి వేస్తుంటారు. తెల్లవారే సరికి చేనంతా గొర్రెల పెంటతో నిండి ఉంటుంది. గొర్రెల మందను కట్టిన చేలకు నీళ్లు పెట్టి దమ్ము చేయడం ద్వారా చేలల్లోని మట్టిలో గొర్రెల పెంట కలిసి నేల సారవంతంగా మారుతుంది. గతంలో రైతుల ఇళ్ల వద్ద పశువులు ఉండేవి. వాటి నుంచి వచ్చిన పెంటను వరి చేలల్లో చల్లి పంటకు ఎరువుగా ఉపయోగించేవారు. ప్రస్తుతం పశువుల పోషణ కష్టతరంగా మారింది. దీంతో రైతులు పశుపోషణపై ఆసక్తి చూపడం లేదు. ఇలాంటి తరుణంలో ఒక్కో ఎకరానికి ఎంతో కొంత నగదు ఇచ్చి మందలను చేలల్లో కట్టుకుంటున్నారు.

అనపర్తి నియోజకవర్గంలో ఇలా..

అనపర్తి మండలంలో 3,144 గొర్రెలు, 481 మేకలు ఉన్నాయి. బిక్కవోలు మండలంలో 3,660 గొర్రెలు, 695 మేకలు, పెదపూడి మండలంలో 44 గొర్రెలు, 294 మేకలు, రంగంపేట మండలంలో 3,679 గొర్రెలు, 3,139 మేకలు ఉన్నాయి.

నేల సారవంతమవుతుంది



వరి చేలల్లో గొర్రెల మందలను కట్టించుకోవడం వలన పెంట భూమిలో కలిసి నేల సారవంతమవుతుంది. దమ్ము చేసిన సమయంలో మట్టితో కలిసి నేల గుల్లబారుతుంది. ఎరువులు, మందుల ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి.

– సామ్యూల్‌జాన్, ఏవో, బిక్కవోలు

దాతల సహకారం అభినందనీయం



ఆడిటోరియంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి దంపతులు

అనపర్తి: గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని పొలమూరులో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించిన ద్వారంపూడి నారాయణరెడ్డి, మాణిక్యం ఆడిటోరియంను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్వారంపూడి నారాయణరెడ్డి వ్యాపార రీత్యా గ్రామాంతరంలో స్థిరపడినా సొంత గ్రామంపై ఉన్న మమకారంతో గ్రామంలో ఆలయాల అభివృద్ధి, సామాజిక సేవ కార్యక్రమాలకు తనవంతు చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పొలమూరు గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే దంపతులను గ్రామ ప్రముఖులు, వైఎస్సార్ సీపీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం కార్తికవన సమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి, ప్రియాంక, జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావరలక్ష్మి, పొలమూరు, అనపర్తి సర్పంచ్‌లు గుడాల ధనలక్ష్మి, వారా కుమారి, ఉపసర్పంచ్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి సూరారెడ్డి పాల్గొన్నారు.

సమ్మె నోటీసు ఇచ్చిన ఉద్యోగులు



ఎంఈఓ గౌరమ్మకు సమ్మె నోటీసు ఇస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

గోకవరం: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం ఎంఈఓ బి.గౌరమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న సమ్మెకు దిగుతున్నామని, దీనిలో భాగంగా ముందస్తుగా సమ్మె నోటీసు ఇచ్చినట్టు మండల జేఏసీ నాయకులు తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

మహిళల ఆరోగ్యంతోనే సమాజ అభ్యున్నతి

- నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు
- వర్సిటీలో అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందని, మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టిని సారించాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ డవలప్‌మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో 'ఉమెన్ హెల్త్ అండ్ హైజీన్' అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలలోను పురుషులతో పోటీ పడుతూ, ఉన్నత స్థానాలలో నిలుస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ఎంసీ హేమనళిని మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుతో నేటి కాలంలో ఎక్కువ మంది మహిళలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. మహిళలు శారీరక, మానసిక ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. ఉమామహేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ సహకారంతో యూనివర్సిటీలో టైలరింగ్‌లో రెండు నెలల సర్టిఫికెట్ కోర్సును ప్రవేశపెడుతున్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నన్నయ వర్సిటీ సందర్శన

ఆదికవి నన్నయ యూనివర్సిటీని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు శుక్రవారం సందర్శించారు. తన గురువైన ఆయనకు నన్నయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు స్వాగతం పలికి, సత్కరించారు.

బీసీల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

- కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరిస్తా
- దివాన్ చెరువు బీసీ నాయకులకు ఎంపీ భరత్ రామ్ హామీ



ఎంపీ భరత్ రామ్‌ను కలిసిన దివాన్ చెరువు బీసీ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: బీసీల సంక్షేమం, అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివిధాలుగా సహకరిస్తున్నారని, ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బీసీ సామాజిక వర్గీయులకు వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్‌రామ్ విజ్ఞప్తి చేశారు. వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను శుక్రవారం ఉదయం దివాన్ చెరువు గ్రామానికి బీసీ సామాజిక నాయకులు, యువత కలిశారు. ఎంపీకి దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ గౌడ, శెట్టిబలిజ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రభుత్వ పరంగా సహకరించాలని కోరారు. ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని ఎంపీ భరత్‌రామ్‌కు అందజేశారు. స్పందించిన ఎంపీ మాట్లాడుతూ దివాన్ చెరువులో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తప్పక సహకరిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అవసరమైన స్థలం ఉందా అని అడగడంతో పాటు తహసీల్దార్, వీఆర్వోలను అడిగి ప్రభుత్వ స్థలం ఎక్కడైనా ఉంటే దాని వివరాలతో దరఖాస్తు చేసుకుంటే వెంటనే జాయింట్ కలెక్టర్‌కు చెప్పి మంజూరు చేయిస్తానన్నారు. అలాగే సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరుతో పాటు ఆర్థికంగా కూడా సహకరిస్తానన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన వంతుగా రూ.20 లక్షల నిధులు మంజూరు చేయిస్తానన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారో అందరూ ఏకాభిప్రాయంతో తెలిపితే పది రోజుల్లో విగ్రహాన్ని అందజేస్తానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో దివాన్ చెరువు గ్రామ బీసీ నాయకులు మార్గాని శ్రీను(ఎంఎస్సార్), మార్గాని రాజుగారి శ్రీను, బడుగు గోపి, మార్గాని చంటి, పీఎస్ఆర్ పండు, తరుణ్ కుమార్, మార్గాని శ్రీను ఉన్నారు.

మైనార్టీల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం



రహదారి ప్రారంభం సందర్భంగా ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి తదితరులు

ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ముస్లిం మైనార్టీల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక పాతవూరు నల్ల కాలువ వంతెన నుండి ముస్లిం శ్మశాన వాటిక వరకు అభివృద్ధి పరచిన రహదారిని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ, ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు, మైనార్టీలకు సంక్షేమ పథకాల మంజూరు చేయడంతోపాటు మైనార్టీ వర్గానికి నామినేటెడ్ పదవులు ఇచ్చి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారన్నారు. ముస్లిం శ్మశాన వాటికకు వెళ్లే రహదారి అభివృద్ధికి నోచుకోక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ ఇబ్బందులను తెలుసుకుని ముస్లిం సోదరులు కోరిక మేరకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి తన సొంత సొమ్ముతో రాంబాబు యువసేన ఆధ్వర్యంలో రూ.2.15 లక్షలతో రాహదారిని అభివృద్ధి పరచడం అభినందనీయమన్నారు. పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆరిఫ్, బోర్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి, సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగంగ అధ్యక్షుడు ఎస్ఎస్, ఎంపీటీసీ సభ్యులు ఏడుకొండలు, కొండేటి భీమేష్, పంచాయితీ వార్డు సభ్యులు చింతా సుజాత, కోటి, కాశీ డేవిడ్ రాజు, కొత్తూరు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి గంగిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

రాజానగరం: జాతీయ ఫార్మసీ 62వ వారోత్సవాలలో భాగంగా గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్యశిబిరం నిర్వహించారు. లెనోరా దంత వైద్య కళాశాల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 160 మంది విద్యార్థులు, అధ్యాపకులకు డాక్టర్ బి.శాంతిప్రియ, బృందం దంత పరీక్షలు చేశారు. అవసరమైన వారికి వైద్య సలహాలు ఇచ్చారు. దంత సంరక్షణపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ ధనరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామచంద్రన్, ఎస్ఎస్ఎస్ పీఓ షేక్ మీరా పాల్గొన్నారు.

కులగణన సర్వే వాయిదా

పెదపూడి: ఈ నెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్వహించ తలపెట్టిన కులగణన సర్వే డిసెంబర్ 10కి రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసినట్లు ఈఓపీఆర్డీ ఎంసత్యనారాయణరెడ్డి తెలిపారు. పెదపూడిలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న కులగణన సర్వే అనివార్య కారణాలతో వాయిదా వేశారన్నారు. ఈ సర్వే గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు చేయాల్సి ఉన్న నేపథ్యంలో వాయిదా వేశారన్నారు.

అన్న సమారాధన



గాడాలలో స్వాములతో భోజనం చేస్తున్న జక్కంపూడి గణేష్

మధురపూడి: కోరుకొండ మండలం గాడాల గ్రామంలో అయ్యప్పస్వామి మాలధారులకు శుక్రవారం వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నసమారాధన చేశారు. వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీతానగరం: చినకొండేపూడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అన్నసమారాధన చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు నాలుగు వేల మంది భక్తులు తరలివచ్చారు. కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా గురువారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, ఏకాహం నిర్వహించారు. అనంతరం ద్వాదశి శుక్రవారం అన్నసమారాధన జరిపారు.

ప్రిన్సిపాల్ అబ్బాయిరెడ్డికి డాక్టరేట్



అనపర్తి: స్థానిక జీబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నల్లమిల్లి అబ్బాయిరెడ్డికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. దీనికి సంబంధించి యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.కిరణ్మయి నుంచి ఉత్తర్వులు అందినట్లు శుక్రవారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. ఇంపాక్ట్ ఆఫ్ సెగ్మెంటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఇన్వెస్టర్స్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ డెసిషన్ మేకింగ్ ఇన్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ క్యాపిటల్ రీజినల్ డెవలప్‌మెంట్ ఏరియా, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై విజయవాడ నిమ్రా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ టి.నారాయణమూర్తి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం



కోటపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



గంద్రేడులో ఆవిష్కరించిన సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డు

రంగంపేట: రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మండలంలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గవరసాని లక్ష్మీదుర్గ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు చంద్రన్న మాట్లాడుతూ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటినీ అవినీతికి తావులేకుండా పథకాలను అమలు చేశామన్నారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమాన్ని కోరే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొక్కసారి సీఎంగా చేసుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా జరిగిన లబ్ధిని ప్రజా ప్రతినిధులు వివరించారు. సంక్షేమ పథకాల బోర్డును ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌ను అందించారు. లబ్ధిపొందిన వారి నుంచి వేలిముద్రలు సేకరించారు. ఆయా కుటుంబాలకు ఇంతవరకు ఏయే పథకాలు అందాయి, అనే వివరాలు అడిగి దానిపై సంతృప్తి చెందారో లేదో తెలుసుకున్నారు. వారింకా ఏ పథకానికి అర్హులో గుర్తించి వాటి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత, రైతు విభాగాల కార్యదర్శులు పాలాటి నాగేశ్వరరావు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు సుంకర అప్పారావు, పార్టీ కన్వీనర్ గవరసాని రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే విద్యాభివృద్ధి

పెదపూడి: రాష్ట్రంలో విద్యాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని ఎంపీపీ కేతా తులసి అన్నారు. గంద్రేడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నోడల్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణరెడ్డి నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలు తెలిపే బోర్డు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించి ప్రజలకు గ్రామసభ నిర్వహించారు. వలంటీరు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నుంచి ఏ కుటుంబం ఎంత లబ్ధి పొందిందో వివరించి ఇంకా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉన్నారా లేదా అనే వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ సీఎం జగన్ ఇంగ్లిష్ మీడియం విద్య, అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, విద్యా వసతి, జగనన్న గోరుముద్ద వంటి పథకాలతో విద్యాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. సర్పంచ్ కుడిపూడి మాధవీలత, ఉప సర్పంచ్ కర్రి శ్రీను, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే అన్ని వర్గాలకూ న్యాయం



కుతుకులూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సత్తి రామకృష్ణారెడ్డి

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కుతుకులూరు గ్రామ సచివాలయం–2 పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు ఆర్కే, పులగం రామకృష్ణారెడ్డి, పీహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లమిల్లి సుబ్బారెడ్డి, పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చిర్ల వీర్రాఘవరెడ్డి, ఎంపీడీఓ కె.హిమ మహేశ్వరి, ఈఓపీఆర్డీ పద్మజ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపైనే జగనన్న దృష్టి

బిక్కవోలు: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని బిక్కవోలు సచివాలయం 4 వద్ద ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో రూ.22,19,2,629తో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా అప్పాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొసారి ఆశీర్వదించి, మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గువ్వల సత్తి రెడ్డి, పోతుల ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.